ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఉదయం తెలుగు దినపత్రిక
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 57 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 9 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి




## నూతన మంత్రుల
# ప్రమాణస్వీకారం
### తెలంగాణ కేబినెట్ విస్తరణ

**హైదరాబాద్, జూన్ 8 (ప్రభాత ఉదయం)**


హైదరాబాద్: తెలంగాణ క్యాబినెట్ విస్తరణ జరిగింది. రాజ్‌భవన్‌లో నూతన మంత్రులుగా జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు పాల్గొన్నారు. మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ అధిష్ఠానం సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకుని నూతన మంత్రులను ఎంపిక చేసింది. దీనిలో భాగంగానే ఎస్సీల నుంచి వివేక్ (మాల), అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (మాదిగ), బీసీల నుంచి వి.శ్రీహరి ముదిరాజ్‌కు అవకాశం కల్పించారు.

**గడ్డం వెంకటస్వామి వారసుడిగా..**

గడ్డం వివేక్ చెన్నూరు నుంచి కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన ప్రముఖ కాంగ్రెస్ నేత జి.వెంకటస్వామి వారసుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2009లో కాంగ్రెస్ తరఫున పెద్దపల్లి ఎంపీగా గెలిచారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 2013లో ..మిగతా 2లో

## నా స్కూల్ బీజేపీ... కాలేజీ టీడీపీలో..
# ఉద్యోగం రాహుల్ వద్ద

**సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్య - హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ 'ఆటో బయోగ్రఫీ' పుస్తకావిష్కరణ - కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి దత్తాత్రేయ, కిషన్‌రెడ్డితో నాకు సన్నిహిత సంబంధాలున్నాయని వెల్లడి**



**హైదరాబాద్, జూన్ 8 (ప్రభాత ఉదయం)**

పదవి ఉన్నా లేకున్నా బండారు దత్తాత్రేయపై ఉన్న గౌరవం ఏ మాత్రం తగ్గదని, పార్టీలకు అతీతంగా అందరూ ఆయన్ను గౌరవిస్తారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ 'ప్రజలకథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదొడుకులు చూసినప్పటికీ దత్తాత్రేయ ఎప్పుడూ వెనకడుగు వేయలేదన్నారు.

గౌలిగూడ టు గవర్నర్ వరకు : గౌలిగూడ గల్లి నుంచి హరియాణా గవర్నర్ వరకు ఎదిగారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. సాధారణ ప్రజలతో ఆయనకు మంచి అనుబంధం ఉందని అన్నారు. పేదలు ..మిగతా 2లో

# మాగంటికి కేసీఆర్ నివాళులు



**హైదరాబాద్, జూన్ 8 (ప్రభాత ఉదయం)**

జూబ్లీ హిల్స్ శాసన సభ్యులు, హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాగంటి గోపినాథ్ పార్థివ దేహాన్ని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులతో కలిసి బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సందర్శించి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజకీయాల్లో అంచలంచెలు గా ..మిగతా 2లో



**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును జూబ్లీ హిల్స్‌లోని ఆయన నివాసంలో ఆదివారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన టి ప్రకాష్ గౌడ్.**
**బుద్వేల్, ప్రభాత ఉదయం**

## హైదరాబాద్ చేరుకున్న
# సిట్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, జూన్ 8 (ప్రభాత ఉదయం)**

సిట్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు హైదరాబాద్‌కు చేరుకొన్నారు 14 నెలల తర్వాత ఆయన అమెరికా నుంచి తిరిగి వచ్చారు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు ప్రభాకర్‌రావు హాజరుకానున్నారు.
ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా నుంచి దుబాయి మీదుగా హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1గా ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై పంజాగుట్ట పీఎస్‌లో గతేడాది కేసు నమోదైన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కోసం అధికారులు సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన కొద్ది రోజులకు ప్రభాకర్‌రావు అమెరికా వెళ్లిపోయారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులు నలుగురిని అరెస్టు చేశారు. వారిచ్చిన వాంగ్మూలం మేరకు ప్రభాకర్‌రావును భారత్ రప్పించేందుకు పోలీసులు ప్రయత్నించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో అమెరికా నుంచి ప్రభాకర్‌రావు భారత్‌కు వచ్చారు. ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో ప్రభాకర్‌రావు భారత్‌కు చేరుకున్నారు.
ఇదే కేసులో అరెస్టైన ఇతర నిందితులు ఇచ్చిన సమాచారంతో ప్రభాకర్‌రావును ప్రశ్నించబోతోంది. సిట్ టీమ్. ప్రభాకర్‌రావు ద్వారా రాబట్టే అంశాలతో%ాా% ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కొలిక్కి వస్తుందని సిట్ భావిస్తోంది.ఫోన్ ట్యాపింగ్ కేసు రాష్ట్రంలో సంచలనంగా మారిన తర్వాత.. ప్రభాకర్ రావు అమెరికాకు వెళ్లిపోయారు. తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థన మేరకు.. విదేశీ వ్యవహారాల



మంత్రిత్వ శాఖ.. ప్రభాకర్ రావు పాస్ట్‌పోర్టును రద్దు చేసింది.
అయితే.. మే 29న ప్రభాకర్ రావు పాస్‌పోర్ట్ పునరుద్ధరించాలని, ట్రావెల్ వీసా జారీ చేయాలని.. సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు వీలు వీలు కల్పించాలనే ఉద్దేశంతో.. సుప్రీం ఈ ఆదేశాలిచ్చింది. అయితే.. భారత్‌కు వచ్చేందుకు అవసరమైన ట్రావెల్ డాక్యుమెంట్ వచ్చాక.. 3 రోజుల్లోగా హైదరాబాద్‌కు వచ్చి విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. బీఆర్ఎస్ హయాంలో సిట్ కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని పంజాగుట్ట పోలీసులు 2024, మార్చి 10న కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావే. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానని గతంలో హైకోర్టును ఆశ్రయించారు ప్రభాకర్‌రావు. కానీ.. ఆ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేశారాయన. సుప్రీం కోర్టు ఆదేశాలతో విచారణకు హాజరవుతున్నారు. ప్రభాకర్ రావు 14 నెలలుగా అమెరికాలో ఉన్నారు. ఆయనపై ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీస్ కూడా జారీ చేసింది.

# కాంగ్రెస్‌లో అలకలు
## నేతల బుజ్జగింపులు.. మీనాక్షి ఓదార్పు



**హైదరాబాద్, జూన్ 8 (ప్రభాత ఉదయం)**

ఎట్టకేలకు అంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన ఏడాదిన్నరకు మళ్లీ కేబినెట్ విస్తరించారు. ఆదివారం జరిగిన కేబినెట్ విస్తరణలో ముచ్చటగా ముగ్గురికే రేవంత్ రెడ్డి కేబినెట్‌లో చోటు దక్కింది. దీంతో తమకు మంత్రి పదవులు వస్తాయని భావించిన పలువురి ఆశలు ఆడియాసలు అయ్యాయి. దీంతో వారంతా అలక వహించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రంగంలోకి దిగి బుజ్జగింపు పర్వానికి తెర తీశారు. ఆ క్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నివాసానికి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేరుకుని ఆయన్ని బుజ్జగించారు. ప్రస్తుత పరిస్థితులు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా అలకబూనిన నేతలకు బుజ్జగించే ప్రయత్నం చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మా మొరను పార్టీ అధిష్ఠానం వినలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లపాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో కొట్లాడటం జరిగిందని గుర్తు చేశారు. కార్యకర్తలు లేకుండా మేం పని చేయలేమని ఆయన స్పష్టం చేశారు. కార్యకర్తల డిమాండ్ మేరకు మంత్రి పదవి అడుగుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీని కాపాడింది మేమే నని ఈ సందర్భంగా ఆయన వివరించారు. మంత్రి పదవి వచ్చినా.. ..మిగతా 2లో



## 'నేను కమిషన్ దగ్గరకు దోషిగా వెళ్లలేదు.. సాక్షిగా వెళ్లాను'

**హైదరాబాద్, జూన్ 8 (ప్రభాత ఉదయం)**

తానే కాళేశ్వరం కమిషన్ ముందుకు దోషిగా వెళ్లలేదని, సాక్షిగా మాత్రమే వెళ్లానని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఆ సమయంలో తాను ఆర్థిక మంత్రిగా ఉ ఒడటంతో తప్పకుండా విచారణకు హాజరుకావాలని పిలిస్తే కమిషన్ ముందుకు సాక్షిగా వెళ్లానన్నారు. బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా వర్క్ షాప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈటల. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'నన్ను కమిషన్ పిలిచింది.. కమిషన్ కూడా సాక్షిగా రమ్మని పిలిచింది తప్ప దోషిగా పిలవలేదు. నేను తప్పకుండా వస్తాను. మా పార్టీ ,కమిషన్ మీద నమ్మకం ఉన్న పార్టీ అని చెప్పి వెళ్లాను. తప్పు చేసిన వారికి శిక్ష పడాలి అనే కోరుకునే పార్టీ మాది. ప్రధాని మోదీ నాయకత్వంలో ఎక్కడ వెతికినా ఒక్క స్కాం కూడా కనపడదు. కాంగ్రెస్ అంటేనే దొంగల పార్టీ. సొంత మంత్రులే జైలుకు పోయారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక తప్పులు.. ఎన్నో డీవియేషన్ జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంది.

# నూతన మంత్రుల ప్రమాణస్వీకారం

మొదటి పేజీ తరువాయి...

తెరాస(ప్రస్తుతం భారాస)లో చేరారు. 2014 ఎన్నికల సమయంలో తెరాస నుంచి మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. పెద్దపల్లి స్థానంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2016లో మళ్లీ వివేక్ తెరాసలో చేరారు. ఎంపీ టికెట్ దక్కకపోవడంతో 2019లో ఎన్నికలకు దూరంగా ఉన్నారు. 2019 ఎన్నికల తర్వాత భాజపాలో చేరారు. 2023లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరిన వివేక్.. చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచారు. 2024లో కాంగ్రెస్ తరఫున పెద్దపల్లి ఎంపీగా వివేక్ కుమారుడు వంశీ గెలిచారు.

**ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే మంత్రి పదవి**

అడ్లూరి లక్ష్మణ్‌ను ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే మంత్రి పదవి వరించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ధర్మపురి నియోజకవర్గం నుంచి గెలిచారు. భారాస అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌పై 2,229 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1968లో ఆయన కరీంనగర్ జిల్లాలో జన్మించారు. పెద్దపల్లి కళాశాలలో ఐటీఐ పూర్తి చేశారు. 1986-1994 మధ్య కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1996-2001 మధ్య ఏపీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2006లో ధర్మారం జడ్పీటీసీగా పోటీ చేసి గెలిచారు. 2009లో ధర్మపురి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2010-2012 మధ్య కరీంనగర్ జడ్పీ ఛైర్మన్‌గా పనిచేశారు.
2009లో అసెంబ్లీ ఎన్నికలు, 2010 ఉపఎన్నికలో ఓడారు. 2013-14 మధ్య ఏపీ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పనిచేశారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. 2018 నుంచి జగిత్యాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు.

**వాకిటి శ్రీహరి రాజకీయ నేపథ్యమిది**

ఎమ్మెల్యే అయిన తొలిసారే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కింది. ఆయన 1972లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి గెలిచారు. భారాస అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిపై 17,522 ఓట్ల తేడాతో గెలిచారు. 2014-2018 మధ్య మక్తల్ జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. 2001-2006 మధ్య మక్తల్ సర్పంచిగా ఉన్నారు. నారాయణపేట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శిగా పని చేశారు.



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న మాజీ కౌన్సిలర్

## పేదలకు ప్రభుత్వాలు ఉచిత వైద్యం అందించాలి

**మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నరసమ్మ లక్ష్మీకాంత్ రెడ్డి .. మన వార్డు మన ఆరోగ్య భద్రత**

**రెండో వార్డులో ఉచిత లైఫ్ ఇన్సూరెన్స్ కార్యక్రమం ప్రారంభించిన మాజీ కౌన్సిలర్**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 8(ప్రభాత ఉదయం ) పేదలకు ఉచిత వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గద్వాల మున్సిపాలిటీ చెందిన రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నరసమ్మ లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలకు గురై యువతతో పాటు అనేక మంది మృత్యువాత పడటంతో గద్వాల మున్సిపాలిటి పరిధిలోని రెండో వార్డు ప్రజల ఆరోగ్య భద్రత కోసం మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నరసమ్మ లక్ష్మీకాంత్ రెడ్డి ఉచిత ఆరోగ్య భీమా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నాయకులు సాయిశ్యాం రెడ్డి మాట్లాడుతూ... గద్వాల మున్సిపాలిటి పరిధిలోని రెండో వార్డుకు చెందిన యువత, ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందారు అని, ఆ కుటుంబం పడుతున్న కష్టాలు అంతా ఇంతా కావని, ఆ నష్టాన్ని మనం ఎవరం తీర్చలేనిది అన్నారు. నిత్యం మన మధ్యలో ఉన్న యువత రోడ్డు ప్రమాదాల బారిన పడటం కలిచివేసిందని, ఇలాంటి సంఘటనలు కళ్ళముందే జరుగుతున్నాయని, వార్డులోని యువత ఆరోగ్య భద్రత కోసం ఉచిత ఆరోగ్య భీమా పాలసీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రమాదాలు గురైన కుటుంబానికి అండగా ఉండాలన్నా ఉద్దేశంతో మా వంతు సాయంగా ఉచిత ఇన్సూరెన్స్ పాలసీని ప్రారంభించినట్లు తెలిపారు. రూ. 10 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ కార్యక్రమాన్ని సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నట్లు, ఈ పాలసీ ద్వారా రూ.10లక్షల ఉచితంగా ఆరోగ్య భీమా పొందవచ్చు అని తెలియజేశారు. రెండో వార్డులోని 18 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాలు నిండినవారు, తమ ఆధార్ కార్డు మరియు నామిని కొరకు ఆధార్ కార్డు తీసుకొని దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 16 వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు వార్డులోని యువత ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మాగంటికి కేసీఆర్ కన్నీటి నివాళులు

మొదటి పేజీ తరువాయి...

ఎదుగుతూ ప్రజా తీర్పుతో మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన ఆయన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ లో ఉన్న నాటి నుండి నేటి వరకు గోపీనాథ్ తో ఉన్న సుధీర్ఘ అనుబంధాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. హాస్పిటల్ లో చేరిన రోజు వెంటనే వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగిందని ఆనారోగ్యం నుండి కోలుకొని త్వరలోనే తిరిగి మన ముందుకు వస్తారని అనుకున్నానని కానీ ఇలా జరుగుతుందని ఊహించలేదన్నారు. గోపీనాథ్ మృతితో మంచి మిత్రుడని కోల్పోవడం దురదృష్టకరమన్నారు.

## నా స్కూల్ బీజేపీ, కాలేజీ టీడీపీలో, ఉద్యోగం రాహుల్ గాంధీ వద్ద

మొదటి పేజీ తరువాయి...

చేసుకునే చిన్న చిన్న వేడుకల్లో ఆయన భాగం అయ్యేవారని గుర్తుచేశారు. దత్తాత్రేయ, కిషన్‌రెడ్డి కుటుంబాలతో తనకు చాలా సన్నిహిత సంబంధాలున్నాయని వివరించారు. 'నా స్కూల్ చదువు బీజేపీలో, కాలేజీ చదువు టీడీపీలో ఉద్యోగం రాహుల్ గాంధీ వద్ద చేస్తున్నా అని ఇటీవల ప్రధానికి చెప్పాను' అని రేవంత్ వివరించారు. తనకు ఉన్న సన్నిహిత సంబంధాలను ఎప్పుడు దాచుకోలేదన్నారు. మంత్రివర్గ విస్తరణ ఉన్నప్పటికీ ఆ కార్యక్రమం అవ్వగానే దత్తాత్రేయ కోసం ఇక్కడికి వచ్చాననన్నారు. ఆయన అజాత శత్రువు అని కొనియాడారు. మా నిర్ణయాల్లో వారి స్ఫూర్తి ఉంది : జాతీయ రాజకీయాల్లో వాజ్‌పేయీకి ఉన్న గౌరవం రాష్ట్రస్థాయిలో దత్తాత్రేయకు ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అని అభివర్ణించారు. ఆయన శైలి, విధానాల నుంచి కొత్తగా రాజకీయాల్లోకి వచ్చే వారు నేర్చుకోవాలని సూచించారు. జంటనగరాల్లో కష్టం వస్తే ప్రజలకు గుర్తుకు వచ్చే నాయకులు పీజేఆర్, దత్తాత్రేయ అని రేవంత్ రెడ్డి అన్నారు. తిరుపతి దర్శనాలు, రైల్వే రిజర్వేషన్ కోసం తమకు సిఫార్సు లేఖలు ఇచ్చేవారన్నారు. తమ నిర్ణయాల్లో వారి స్ఫూర్తి ఉంటుందని అన్నారు. మంత్రివర్గ సమావేశం ఇక్కడే పెట్టుకోవచ్చు : పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పలు రాష్ట్రాలకు చెందిన గవర్నర్లు, తెలంగాణ మంత్రులు పాల్గొన్నారు. దీంతో కార్యక్రమానికి హాజరైన అతిథులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఛలోక్తి విసిరారు. ఈ వేదిక గవర్నర్‌ల పరేడ్‌లా ఉందన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న మంత్రివర్గం మొత్తం ఈ వేదికపైనే ఉందని, తాను మంత్రివర్గ సమావేశం ఇక్కడే పెట్టుకోవచ్చని సీఎం సరదాగా వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్‌లో అలకలు.. నేతల బుజ్జగింపులు

మొదటి పేజీ తరువాయి...

రాకున్నా పార్టీ లైన్‌లోనే ఉంటామని కుండ బద్దలు కొట్టారు. పొరపాట్లు చేయవద్దని పార్టీ అధిష్ఠానాన్ని కోరుతున్నామని చెప్పారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వాళ్లకు మంత్రి పదవులు ఇస్తే కార్యకర్తలు బాధపడతారని పేర్కొన్నారు. తప్పులు చేయకుండా పార్టీ లైన్‌లో పని చేయాలని ఆయన పార్టీ కేడర్‌కు సూచించారు. వ్యక్తిగత నిర్ణయం తీసుకోవద్దని తెలిపారు. పది ఉమ్మడి జిల్లాలకు మంత్రి పదవులు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాకు గతంలో ఆరుగురు మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. పార్టీ పక్షానే తాను ఉంటానని ఈ సందర్భంగా ఆయన కుండ బద్దలు కొట్టారు. అధిష్ఠానానికి చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వాలని పీసీసీ చీఫ్‌ను కోరామన్నారు. పార్టీ బాగోగుల కోసమే చెప్తున్నామన్నారు. పార్టీకి ఇబ్బందికర పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమర్థిస్తామని స్పష్టం చేశారు. కొట్లాడి అధికారంలోకి వచ్చాక పార్టీకి నష్టం జరుగుతోందన్నారు. పార్టీకి చెప్పదలచుకున్న విషయాన్ని చెప్పానని స్పష్టం చేశారు. నా సామాజిక వర్గమే అడ్డుగా వస్తే పార్టీ కోసమైనా త్యాగం చేస్తానంటూ ఆయన తేల్చి చెప్పారు. పదవీ త్యాగానికి కట్టుబడి ఉన్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.




సిపిఎం సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

## ఇల్లు లేని పేదలకు గృహ శశి కల్పించాలి

**సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

రాజేంద్రనగర్, జూన్ 8() ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు సాధన కోసం సిపిఎం పార్టీ పోరాటంకి సిద్ధం అవుతోందని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ రాజేంద్రనగర్, శంషాబాద్ మండలం సంబంధించిన సిపిఎం పార్టీ కార్యకర్తల సభ కాటేదాన్ సిఐటియు కార్యాలయంలో జిఎం గట్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం ప్రారంభ ఉపన్యాసం సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జి కవిత చేసిన. అనంతరం ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరై ముందుగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల యుద్ధంలో చనిపోయిన ఆర్మీ జవాన్లకు , పౌరులకు , విప్లవ పోరాటాల్లో అమరులైన నాయకులకు అందరికీ ఐదు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... మూడవసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం పెరిగిన ధరలు రోజురోజు పెంచుతూ పేద ప్రజలకు నడ్డి ఏడుస్తుందన్నారు. మరొకవైపు బడా పెట్టుబడి దారి కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయలు రాయితీ లిస్టు రైతులకు మాత్రం వేధిస్తూ ఎలాంటి క్వశ్చన్ గా వివరిస్తుందన్నారు. కార్మికులకు కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి శ్రమ దోపిడి గురిచేస్తుందని ఆరోపించారు. కార్మికులను దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశ భవిష్యత్తులో అయినా భవిష్యత్తుకు నూతన ఉపాధి పొందే విధంగా ఉద్యోగాలు పరిశ్రమలు ఉత్పత్తి శక్తులు ఏర్పాటు చేయకుండా ప్రజల ఆలోచనలు పక్కదారి పట్టిస్తూ కాలయాపన చేస్తుందన్నారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం పాలన సరిగా లేదు మేము సరైన పాలన అందిస్తామని ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మా దగ్గర డబ్బులు లేవు మేము ఏమి చేయలేము అని చెప్పి మాట్లాడటం చేతగానితనానికి నిదర్శనం అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలో అమలు చేయకుండా ప్రతిపక్షాలను తిడుతూ కాలయాపన చేస్తున్నాడు కాబట్టి ప్రభుత్వం ఎవరైనా తమ సమస్యలు పరిష్కారం చేయకపోతే సిపిఎం పార్టీ సభ్యులు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు అభ్యుదయ వాదులు విద్యార్థులు మేధావులు కర్షకులు కార్మికులు ఏకమై ప్రభుత్వాన్ని మెడలు వంచి మన సమస్యలు పరిష్కరించుకోవాలి ప్రధానంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో రాజేంద్రనగర్ మండలం శంషాబాద్ మండలంలో ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ స్థలాలను కాజేస్తూ వారికి తొత్తులుగా ఉన్నవారికి అప్పచెప్తున్న చూసి చూడనట్టుగా వివరిస్తుంది పైకి మాత్రం హైడ్రా పేరుతో హల్చల్ చేస్తూ కనిపిస్తుంది లోపల మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదు ఖాళీగా ప్రభుత్వ భూమిని కబ్జా నుండి కాపాడి ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి అలా ఇవ్వని ఎడల ఈ మధ్యకాలంలో సిపిఎం పార్టీ సర్వే చేసిన సందర్భంగా అనేక ప్రభుత్వ భూములు గుర్తించడం జరిగింది. ఆ భూములలో ఇల్లు లేని పేదలందరికీ ఇళ్లస్థలాల భూ పోరాటానికి సిద్ధమవ్వాలి అలాగే కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మిక చట్టాలను సవరణ చేసి కనీస వేతనం అమలు చేయాలి కాబట్టి మీరందరూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటానికి సిద్ధం కావాలి ఇల్లు లేని పేదలందరిని గుర్తించి ఇళ్లస్థలాల పోరాటానికి సిద్ధం కావాలని ఆయన డిమాండ్ చేయడం జరిగింది. ఈ సభలో ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమారు,సిపిఎం పార్టీ రాజేందర్ నగర్ మండల కమిటీ సభ్యులు జీఎం కురుమయ్య, మణెమ్మ,ఎన్ జంగయ్య. ఎస్ మోహన్. పిసికే భాస్కర్. బి వెంకటయ్య. వీరితోపాటు సిపిఎం పార్టీ నాయకులు శ్రీనివాస్. యాదన్న. శంకర్. ప్రవీణ్ .సచిన్. వెంకటస్వామి. ఈ సభకు 76 మంది ప్రధానమైన నాయకులు హాజరయ్యారు

# ఆత్మీయంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**





గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 8(ప్రభాత ఉదయం)వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామం లో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 19 87 -1988 ఎస్ ఎస్ సి బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థులు 38 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం ఏర్పరచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాటి విద్యా బోధన చేసిన గురువులైన తెలుగుపండితుడు ఎం.ఎన్ కిష్టప్ప, ఆనాటి హెచ్‌ఎం కే.వెంకటరామిరెడ్డి,మ్యాథమెటిక్స్ టీచర్ ఎస్. శంకర్ గౌడ్, సైన్స్ మాస్టారు వెంకట్ రాములు యాదవ్, లను సభాప్రాంగణం నుంచి డయాస్,వరకుపూర్వపు విద్యార్థులుపూలుచల్లుకుంటూసాదరంగాస్వాగతంపలికారు. అనంతరం గురువులను వేదిక మీదికి ఆహ్వానించారు.తరువాతదివంగతులైన ఆ ఆనాటి గురువులు చిన్నయ్య,వహాబు,రాములు,శంకర్,రెడ్డి,అనంతరాఘవులు,పూర్వపువిద్యార్థులుమాషన్న,పింజారికాశీం, రామాపురం కాజాహుస్సేన్, కోవెలదిన్నె ఖాజాహుస్సేన్,విష్ణువర్ధన్రెడ్డిల మృతికి సంతాపసూచకంగా రెండు నిమిషాలు మౌనంపాటించి,బాలికలచేత,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గురువుల సమక్షంలోపూర్వపువిద్యార్థులు పరిచయ కార్యక్రమంనిర్వహించారు ఆనాటి గురువులు శంకర్ గౌడ్, వెంకట్రాంరెడ్డి, వెంకట్ రాముడు యాదవ్,ఎం. ఎన్.క్రిష్టప్ప, ప్రస్తుత వడ్డేపల్లి మండల ఎంఈఓ నరసింహులు మాట్లాడుతూ పూర్వపు విద్యార్థులతో గత జ్ఞాపకాలను,పాఠశాల ఆనాటి పనితీరు గురించి మాట్లాడడం జరిగింది. అనంతరం గురువులను ఆత్మీయంగా,అత్యంత గౌరవంగాపూలమాలలు,శాలువాలతోఘనంగాసత్కరించి,వారి వారి గత అనుభవాలను గుర్తుచేసుకుంటూ ప్రస్తుతపరిస్థితులనుఒ కరితోమరొకరు పంచుకున్నారు. అనంతరంఘుమఘుమ రుచులతో తయారు చేయించినవెజిటేరియన్,నాన్ వెజిటేరియన్ భోజనం చేసుకుంటూ పూర్వపు విద్యార్థులు ఒకరితో,మరొకరుపూర్వపు జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా భోజనం ఆరగించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు, పెద్దఇస్మాయిల్,ఎద్దుల దేవేందర్ రెడ్డి, నాడగౌని దామోదర్ రెడ్డి, జిల్లెడుదిన్నె రాధాకృష్ణారెడ్డి,కోవెలదిన్నె తిక్కయ్య, చంద్రశేఖర్ శెట్టి, హనుమంతరావు, సత్యారెడ్డి,రాంభూపాల్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,ఆర్. ఎన్.వెంకటేష్ ,యూసుఫ్ మియా బి.మద్దిలేటి, తిరుమల్ రావు, భీమేశ్వర్ రెడ్డి, తిమ్మయ్యశెట్టి,ఎం.చెన్నయ్య, ఈశ్వ రన్న, పెద్దబాబు,గంట పోగు నాగరాజు,ఎమ్. ఎస్.రాముడు,బుచ్చన్న,మంజులత,సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిగా శ్రీహరికి చోటు దక్కటం జిల్లా, బడుగులకు ఎంతో న్యాయం

**శ్రీహరి మంత్రిగా ప్రమాణం చేయడం పట్ల హర్షం**

**కాంగ్రెస్ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి**



కొత్తకోట, జూన్ 8(ఉదయం) మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి మంత్రివర్గంలో చోటు కల్పించడం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, బలహీన వర్గాలకు న్యాయం కలిపినట్లు అవుతుందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెంటులో రాష్ట్రం మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా డాక్టర్ వాకిటి శ్రీహరి మంత్రి కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు .జాతీయ కాంగ్రెస్నాయకులు రాహుల్ గాంధీ ,జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డికి శ్రీహరిని మంత్రిగా బడుగు వర్గానికి చెందిన అన్ని వర్గాలను కలుపుకుపోయే నాయకుడైన శ్రీహరి ని మంత్రివర్గంలోకి తీసుకోవడం పట్ల కృతజ్ఞతలు వేముల శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. మంత్రి శ్రీహరికి యన్.జె,బోయోజ్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,జెసిపి రాములు, పి. మోహన్ రెడ్డి, కదిరె సాయిల్ యాదవ్,రాముల యాదవ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కష్టజీవుల రాజ్యం ఎర్రజెండాతోనే సాధ్యం

**సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**
**ఘనంగా సిపిఐ పార్టీ బాలాపూర్ మండలం 6వ మహాసభ**
**సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శిగా ఎన్నికైన ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి**
**సిపిఐ పార్టీ బాలాపూర్ మండల సహాయ కార్యదర్శిగా జాటోత్ రెడ్యా నాయక్ ఎన్నిక**



బాలాపూర్, జూన్ 8 ( ప్రభాత ఉదయం) భారత కమ్యూనిస్టు పార్టీ బాలాపూర్ మండల 6వ మహాసభ హెూలీయ దాసరి సంక్షేమ సంఘం భవన్ లెనిన్ నగర్ లో ఘనంగా నిర్వహించారు... సిపిఐ పార్టీ మండల మహా సభ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ జెండాను సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఎగరవేశారు... మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ... బాలాపూర్ మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని ప్రజల సమస్యల పరిష్కారం ఎజెండాగా సిపిఐ పార్టీ పనిచేస్తుందని కష్టజీవుల రాజ్యం కమ్యూనిస్టు పార్టీతోనే సాధ్యమని అన్నారు. పెట్టుబడిదారీ సమాజంలో తీవ్ర అసమానతలు పెరిగిపోతున్నాయని అసమానతలు లేని సమాజం కష్టజీవుల శ్రామికుల సమాజం ఎర్రజెండాతోనే సాధ్యమని దోపిడీ లేని సమసమాజ స్థాపన కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించాలని పేర్కొన్నారు... కేంద్ర ప్రభుత్వం అమాయక ఆదివాసి గిరిజనులపై అత్యాకాండ కొనసాగిస్తుందని మావోయిస్టులు చర్చలకు ఆహ్వానించిన నేపథ్యంలో వెంటనే మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.... పాలకవర్గాలు ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా పనిచేయడం లేదని బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు.... ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతంగా నిర్వహించాలని మహాసభలో పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కౌన్సిల్ ను 15 మంది సభ్యులతో మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శిగా ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి సహాయ కార్యదర్శిగా జాటోత్ రెడ్యానాయక్ కౌన్సిల్ సభ్యులుగా పిచ్చిరాజు, దేరంగుల శంకరయ్య, జాజాల అంజయ్య, శివ , బండ యాదమ్మ యాదవ్, రమా పాండు నాయక్, వీరస్వామి, కౌసల్య, దేవయ్య, రమేష్, మిరియాల లక్ష్మమ్మ, పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరిని కలసి శుభాకాంక్షలు తెలిపిన బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్



రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరి ని కలసి అభినందిస్తున్న ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్

బుద్వేల్, జూన్ (ప్రభాత ఉదయం) : మంత్రి వర్గ విస్తరణలో ముదిరాజ్ వర్గానికి చెందిన మక ల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ అదిష్టానవర్గానికి దన్యవాదాలు తెలుపుతున్నట్లు ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రిగా అదివారం ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరి ని కలసిన బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు, ఎస్సీలకు అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే సామాజిక న్యాయం సాధ్యమని గుర్తు చేశారు.




అత్తాపూర్ మల్లయ్య టవర్స్ వద్ద గుమిగూడిన యువకులు

## ఆటోలో పశువులు తీసుకెళ్తున్నారని గొడవ

బుద్వేల్, జూన్ 8 (ప్రభాత ఉదయం). : రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లయ్య టవర్ సమీపంలో ఒక ఆటోలో ఆవులను తీసుకు వెళ్తున్న సమయంలో స్థానికులకు అనుమానం వచ్చి చూడగానే ఆటో డ్రైవర్ కు స్థానికులకు వాగ్వాదం చోటుచేసుకుంది. రోడ్డుపై వెళ్తున్న వ్యక్తులు ఆపి ఏం జరుగుతుందో అని చూసి తర్వాత ఇరువర్గాల మధ్యన ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఇందులో పోలీసులకు స్థానికులకు గాయాలు కావడంతో వెంటనే అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది అంతా ఘటన స్థలానికి చేరుకొని అక్కడే ఉన్న ఇరు వర్గాలను చెదరగొట్టి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నరు.

## జంతు కళేబరాలు ఉన్నాయని డీసీఎంకు నిప్పు పెట్టిన యువకులు



డీసీఎం కు నిప్పు పెట్టిన దుండగులు

బుద్వేల్, జూన్ 8 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడా వద్ద ఒక డీసీఎం వాహనంలో పశువులకు సంబంధించిన కళేబరాలని తరసిస్తున్నట్టుగా స్థానికులకు సమాచారం రాగానే ముందుగా వెళ్లి డీసీఎంను ఆపి ఆందోళన చేశారు. అయినప్పటికీ పారిపోవడానికి ప్రయత్నించిన డీసీఎం డ్రైవర్ని పట్టుకొని పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకునేసరికి స్థానికులు డీసీఎంకు నిప్పంటించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



స్వర్గీయ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కు నివాళులర్పిస్తున్న బి.ఆర్.ఎస్ నాయకులు

## స్వర్గీయ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

రాజేంద్రనగర్, జూన్ 8(ప్రభాత ఉదయం) అకాల మరణం చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కు అత్తాపూర్ డివిజన్ భారత్ రాష్ట్ర సమితి నాయకులు నివాళులర్పించారు. ఆదివారం అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్గూడ చౌరస్తాలో ఏర్పాటుచేసిన మాగంటి గోపీనాథ్ సంతాప సభలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సంతాప కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి, చేట్టి గారి నరేందర్ అలియాస్ చిన్న, ఆర్. జంగయ్య, కొండమీది హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.





కవ్వగూడ లో ఎస్ ఎస్ కె సమాజ్ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఆ సంఘం ప్రతినిధులు

## కవ్వగూడలో ఎస్ఎస్ కె సమాజ్ భవనం నిర్మాణం

బుద్వేల్, జూన్ 8 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం కవ్వగూడ గ్రామంలో రాజేంద్రనగర్ కు చెందిన సోమవంశ సహస్రార్జున క్షత్రీయ పట్కార్ ( ఖత్రీ) సమాజ్ భవన్ ను నిర్మించడానికి ఆదివారం ఆ సంఘం ప్రతినిధులు భూమి పూజ చేశారు. సమాజ్ అధ్యక్షుడు డాక్టర్ ఆనంద్ రావు మెంగ్జీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎస్ఎస్ కె సమాజ్ కు చెందిన సభ్యులందరు పాల్గొన్నారు. త్వరలోనే సంఘ భవన్ ను నిర్మించి భవిష్యత్తులో అన్ని కార్యక్రమాలు ఆక్కడి నుంచే చేపడతామన్నారు. కార్యక్రమ ంలో సంఘం ఉపాధ్యక్షుడు ఉమేశ్ చవాన్, ప్రధాన కార్యదర్శి రాజేశ్ హబీబ్, కార్యదర్శి మహేశ్ చవాన్, కోశాధికారి రజనీకాంత్ తిర్మల్, రాకేశ్ లు పాల్గొన్నారు.



జుబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ బౌతిక కాయంపై పుష్పగుచ్చాలుంచి నివాళులర్పిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్.

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ బౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్, తదితరులు

బుద్వేల్, ప్రభాత ఉదయం




## భవాని కాలనీలో కిడ్జీ ప్లే స్కూల్ ప్రారంభోత్సవం






కిడ్జీ ప్లే స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, భవానీ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు



భవాని కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కిడ్జీ ప్లే స్కూల్ ను ప్రారంభిస్తున్న రాజేంద్రనగర్ మండల గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు ఎం. ప్రభాకర చారి, చిత్రంలో play school ప్రిన్సిపాల్ ఆయేషా, కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అక్కెం కృష్ణా యాదవ్, మహ్మద్ సాజిద్ లు



తరగతి గది ని ప్రారంభిస్తున్న బీజేపీ సీనియర్ నాయకులు వేముల మల్లేష్



తరగతి గదిని ప్రారంభిస్తున్న అక్కెం కృష్ణా యాదవ్, మహ్మద్ ఎజాజ్ లు

బుద్వేల్, జూన్ 8 (ప్రభాత ఉదయం) : చదువు మనిషిని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందని రాజేంద్రనగర్ మండల గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఎం ప్రభాకర చారి అన్నారు. భవాని కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కిడ్జీ ప్లే స్కూల్ ను ఆయన స్కూల్ ప్రిన్సిపల్ ఆయేషా, నిర్వాహకులు మహమ్మద్ సాజిద్, ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘం ప్రతినిధులు, భవాని కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లతో కలిసి ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్య లో ప్లే స్కూల్ లు అత్యంత కీలకామైనవి , ప్రధానమైనవి అన్నారు. చిన్న నాడు చదువుపై చిన్నారులకు ఆసక్తి పెంచేలా ప్లే స్కూల్ లు పని చేయాలన్నారు.

**తరగతి గదులను ప్రారంభించిన ప్రముఖులు :**

కిడ్జీ ప్లే స్కూల్లో ఏర్పాటు చేసిన ఒక్కొక్క తరగతి గదిని ఒక్కొక్క ప్రముఖుడు ప్రారంభించారు. భవాని కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అక్కెం కృష్ణా యాదవ్ చిన్నారుల తరగతి గదిని ప్రారంభించగా, కాలనీ ఉపాధ్యక్షులు ఎస్ వి సతీష్ కుమార్ ప్లే గ్రూప్ తరగతిని ప్రారంభించారు. కాలనీ ప్రచార కార్యదర్శి బండి నరోత్తం రెడ్డి, కోశాధికారి మహమ్మద్ ఎజాస్, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి రూపేష్ శుక్ల , కార్య నిర్వాహక కార్యదర్శి భాష లు ఒక్కొక్క తరగతి గదిని ప్రారంభించారు. బీజేపీ సీనియర్ నాయకుడు వేముల మల్లేష్ ఒక తరగతి గదిని ప్రారంభించారు. ప్రముఖ సాహితీవేత్త, డాక్టర్ వేము వందనం కార్యాలయ గదిని ప్రారంభించారు. కార్యక్రమంలో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ప్రధాన కార్యదర్శి జి . శరవణ్ కుమార్, సలహాదారులు డాక్టర్ సంజీవ, పి . శోభారాణి, కే శ్రీనివాసరావు , వాజీద్, జి. సుబ్బారావు, ప్లే స్కూల్ ఉపాధ్యాయులు జెరుషా, సరళ, స్వాతి, సుమిత్ర, షర్మిల, స్థానికులు సాయి యాదవ్, జి. రఘు, పాత్రికేయులు అప్పారెడ్డి గూడెం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేడు కిస్మత్పూర్‌లో విద్యుత్ సరఫరాల అంతరాయం

బండ్లగూడ, జూన్ 8(ప్రభాత ఉదయం) కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం సోమవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజ్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని విద్యాపీఠం విద్యుత్ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 9:30 నుండి 12:30 వరకు సరస్వతీ విద్యాపీఠం, భవాని కాలనీ, సిరి ఎంక్లేవ్, శ్రీనివాసన్ ఎంక్లేవ్, ధాత్రి లేఅవుట్, ఆనంద నగర్, కృష్ణానగర్, శివాజీ యూత్ బిల్డింగ్, బండ్లగూడ జాగీర్, పోచమ్మ టెంపుల్, వికాస్ నగర్, మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5 గంటల వరకు రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీ సాయి కాలనీ, ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్నారై టౌన్షిప్, రాధా రియాలిటీ, వివేకానంద కాలనీ, ఓంనగర్ కాలనీ, ఎస్ ఎం ఎంక్లేవ్ 1,2, సిఎల్ విల్లాస్, పూజా విల్లాస్, రాక్ చర్చ్, కీర్తి విల్లాస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.



## ఈనెల 10వ తేదీన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యుల బృందం జిల్లాల పర్యటన

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 8 (ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లాలో మంగళవారం 10వ తేదీన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిటీ సభ్యులతో కలిసి పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటన లో భాగంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11:00 గంటలకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితుల సమస్యల పరిష్కారంతో పాటు భూ సమస్యలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు తీరుపై చర్చించేందుకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల సంఘాల నాయకులు తప్పనిసరిగా హాజరై తమ సమస్యల పట్ల కమిషన్ కు వినతి పత్రాలను సమర్పించుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.



## కొత్తపాలెంలో గుర్తు తెలియని జంతువు దాడి..?

### భయాందోళనలో గ్రామస్థులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 8(ప్రభాత ఉదయం)ధరూర్ మండలం కొత్తపాలెం గ్రామ సమీపంలో గుర్తు తెలియని జంతువు దాడితో లేగదూడకు మృతి చెందింది. గ్రామానికి చెందిన రమేష్ రైతు తన వ్యవసాయ పొలంలో పశువులను కట్టేసి వెళ్లాడు. ఆదివారం ఉదయం పశువుల కొట్టం దగ్గరకి వెళ్లి చూడగా ఆవు దూడ పై గుర్తు తెలియని జంతువు విచక్షణ రహితంగా దాడి చేయడంతో మృతి చెందినట్లు గుర్తించాడు. దీంతో గ్రామస్థులు, పరిసర ప్రాంత ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో తోడేళ్లు తిరుగుతున్నట్టు కొంతమంది అనుమానం వ్యక్తం చేస్తుంటే మరి కొందరు వింత జంతువు అంటూ భయాందోళన చెందుతున్నారు.



పదవ తరగతిలో మంచి మార్గం సాధించిన విద్యార్థిని సన్మానిస్తున్న ప్రతినిధులు

## బేడ బుడగ జంగాలు విద్య అభివృద్ధిలో ముందుకు సాగాలి

### గద్వాల వాసి రిపోర్టర్ సిరిగిరి కృష్ణ రిపోర్టర్ కూతురు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన సందర్భంగా సన్మానం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 8 (ప్రభాత ఉదయం ) బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ పదోతరగతి విద్యార్థుల ప్రతిభ పురస్కారాల కార్యక్రమం విజయవంతం అయింది. హైదరాబాద్ శాంతిచక్ర హాల్లో నిర్వహించిన ప్రతిభా పురస్కారాలు కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదగా గద్వాల వాసి సిరిగిరి కృష్ణ రిపోర్టర్ కూతురు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన సందర్భంగా శాలువాతో సన్మానించి ప్రతిభ పురస్కార అవార్డు తో ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. సుదూర ప్రాంతాల నుండి విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి కార్యక్రమానికి హాజరై వారి ప్రతిభ పురస్కారాన్ని మేధావులు,విద్యావంతులు మోటివేషన్ స్పీకర్స్ చేతుల మీదుగా అందుకుని సంబరపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపల్ ఆచార్య చింతకింది ఖాసిం , మాజీ ఐడిఏఎస్ అధికారి పిఎస్ఎన్ మూర్తి ,బేడ బుడగ జంగం జాతిపిత డాక్టర్ ఎన్ ఆర్ వెంకటేశం , బేడ బుడగ జంగం ఆణిముత్యం డిఎస్పి మదనం గంగాధర్ , మోటివేషనల్ స్పీకర్ సిద్ధ ఆర్ వెంకట్ , సినీ హీరో నవీన్ రాజ్ , బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్యం ,జాతీయ అధ్యక్షులు కోడిగంటి నరసింహ , రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవ్ , ఆల్ ఇండియా బి బి జే ఉపాధ్యక్షులు,తూర్పాటి పాండు , ముఖ్య అతిథులుగా పాల్గొని వారి అద్భుతమైన సందేశంతో విద్యార్థుల్లో స్ఫూర్తిని రగిలించారు.

# పిల్లలను విద్యావంతులను చేసినప్పుడే అభివృద్ధి

### తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

### విద్యతోనే సమాజాభివృద్ధి

### మంత్రివర్గంలో ముదిరాజులకు స్థానం కల్పించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన జ్ఞానేశ్వర్

మహబూబ్ నగర్, జూన్ 8(ప్రభాత ఉదయం) పిల్లలను తల్లిదండ్రులు విద్యావంతులు చేసినప్పుడే అభివృద్ధి చెందుతారని అందుకోసం విధిగా విద్యావంతులను చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభా అవార్డ్ పురస్కారాల్లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహబూబ్ నగర్ పట్టణం లో ఎన్ టి ఆర్ కళ్యాణ మండపం లో తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి లో ఏ గ్రేడ్ సాధించిన విద్యార్థులకు ప్రతిభా అవార్డ్ పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పదవతరగతి లో ఏ గ్రేడ్ సాధించిన విద్యార్థులను శాలువా తో సత్కరించి జ్ఞాపిక



పదవ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థినీని సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్

అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. చదువులో ముందంజ వేస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. పదవ తరగతిలో ప్రతిభ చాటిన సంఘం విద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించారు. తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమానికి కృషి చేస్తుందని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ముదిరాజ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిందని తెలియచేశారు. అదేవిధంగా కామారెడ్డి డిక్లరేషన్ లో తెలిపిన విధంగా రాష్ట్రం లో కులగణన నిర్వహించి అత్యధిక జనాభా ముదిరాజులదే అని గణాంకాలతో నిరూపించిందని తెలియచేశారు. అదేవిధంగా ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి శాసనసభ్యునిగా ఎన్నికైన వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని మంత్రివర్గంలోకి తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియచేశారు. అదేవిధంగా ముదిరాజ్ సామాజిక వర్గ చిరకాల కోరిక అయినటువంటి బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మార్చటం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జడ్చర్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ విజయలక్ష్మి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నారాయణ ముదిరాజ్, కోట్ల పుష్పలత ముదిరాజ్ , డాక్టర్ శ్రీనివాస్ ముదిరాజ్ దంపతులు ,ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మనోహర్ ముదిరాజ్ ముదిరాజ్ , ఎర్రబాలప్ప ముదిరాజ్ ,, పరమేశ్ ముదిరాజ్ , రజనీకాంత్ ముదిరాజ్ , జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు , ఇతర ముదిరాజ్ సంఘ నేతలు విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.



బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు

## మీ పిల్లలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే చేర్పించండి

### అత్తాపూర్ ఉపాధ్యాయులు

బుద్వేల్ జూన్(ప్రభాత ఉదయం) : అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఉ పాధ్యాయులు ఆదివారం పాఠశాల పరిసర కాలనీలలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మీ పిల్లలను అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని అవగాహన కల్పించారు. పాఠశాలకు చెందిన ఉ పాధ్యాయులు రోజారాణి, హేమలత, ఫిజికల్ డైరెక్టర్ రంగారెడ్డి తదితరులు ఇంటింటికి వెళ్లి బడీ ఈడు గల్ల పిల్లల వివరాలు సేకరించి వారిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని సూచిను న్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు మద్యాహ్న భోజన పథకం ద్వారా బోజనం అందజేయడం జరుగుతుందన్నారు. ఉచిత పాఠ్య, నోటు పుస్తకాల పంపిణీ, స్కూల్ డ్రెస్కులు కూడా ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల పిల్లల కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనేక సౌకర్యాలు కల్పిస్తు విద్యాబోదన చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే చేర్పించాలన్నారు. ఇక్కడ అనుభవజ్ఞులైన ఉ పాధ్యాయులు ఉంటారన్నారు.




మాట్లాడుతున్న జె రుద్ర కుమార్

## పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సిందే

బుద్వేల్, జూన్ (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలలో అర్హులైన పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జె.రుద్రకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం కాటేదాన్ లోని సీఐటీయు కార్యాలయంలో పార్టీ నాయకులు జీఎం గట్టయ్య అధ్యక్షతన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటు డిమాండ్ చేస్తు సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో పాల్గొన్న జె.రుద్రకుమార్, సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జి.కవిత, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్యలు ప్రసంగించారు. ఈ మధ్య కాలంలో దేశం కోసం అమరులైన వీర జవాన్లకు, విప్లవ పోరాటాలలో అమరులైన నాయకులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతు పేదల నడ్డి విరుసు న్నారన్నారు. లేబర్ చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హయంలో మతోన్మాదం ఎక్కువైందన్నారు. శంషాబాద్ మండలం లో ప్రభుత్వ భూములను ప్రజా ప్రతినిధులు కబ్జా చేసి సొంతం చేసుకుంటున్నారని, వాటిని అపి పేదలకు ప్రభుత్వ స్థలాలలను పంచిపెట్టాలన్నారు. కాటేదాన్, గగన్పహడ్, సాతంరాయి ప్రాంతాలలో ఉన్న పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసేలా కం పెనీల యజమానులపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.ఎం కురుమయ్య, మణెమ్మ, ఎన్.జంగయ్య, ఎస్.మోహన్, పీసీకే భాస్కర్, బి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



స్వర్గీయ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు

## స్వర్గీయ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి తీరని లోటు

### మాజీ కౌన్సిలర్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్

రాజేంద్రనగర్, జూన్ 6(ప్రభాత ఉదయం) స్వర్గీయ జూబ్లీహిల్స్ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నగర ప్రజలకు, పార్టీకి తీరని నష్టమనికి మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ అన్నారు. ఆదివారం మైలార్దేవ్పల్లె డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే స్వర్గీయ మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ... మాగంటి గోపీనాథ్ అకాల మరణం పై ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన ప్రజా సేవకుడు పార్టీకి చేసిన కృషి చిరస్మరణీయం గా నిలిచిపోతుందన్నారు. ఆ దేవుడు మాగంటి గోపీనాథ్ ఆత్మకు శాంతి కల్పించాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు .ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా ,జి రాజు, ఉప్పల్ శీను ,కార్తీక్, భాస్కర్, భూదేవి, సరితా ,మహేష్ ,సునీల్, రాజ్ కుమార్ ,బొంబాయి రవి, తిమ్మప్ప ,మల్లేష్, రాజు ,అమృతమ్మ ,మై బమ్మ ,శివారెడ్డి ,భరత్ తదిత రులు పాల్గొన్నారు.



కిడ్జీ ప్లే స్కూల్ ను ప్రారంభిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## అత్తాపూర్ నలంద నగర్, రోడ్డు నంబర్13లో కిడ్జీ ప్లే స్కూల్ ప్రారంభం

బుద్వేల్, జూన్ 8 (ప్రభాత ఉదయం): అత్తాపూర్ నలందనగర్ లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన కిడ్జి ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై, ప్రిన్సిపాల్ శిరీష, మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ తో కలసి ప్రారంభించారు. బాల్య దశలోనే పిల్లలకు సృజనాత్మక ఆలోచనలు పెంపొందించేలా తీర్చిదిద్దే బాధ్యత గురువులుగా ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకే ఉంటుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. ఇది ప్రధానంగా రెండున్నర సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల మధ్య పసిపిల్లలు మరియు పిల్లలకు ఒక ప్రైమర్ గా పనిచేస్తుందని, మరియు అభిజ్ఞ అభివృద్ధి పై దృష్టి పెడుతుందని ప్రిన్సిపాల్ కిషోర్ అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్,ప్రిన్సిపాల్ శిరీష ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు పలుగు చెరువు మహేష్, ప్రభాకర్ రెడ్డి,సినియరు రిపోర్టర్ మిద్దెల భుజంగారెడ్డి, రిపోర్టర్ నరసింహ పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608